# Ramanilo Bathukamma Lyrics

Song by Nalgonda Gaddar  Narsanna | Telugu

---

(Female)

కోలో కోలమ్మ కోలోయమ్మ
కొమ్మల్లిద్దరు మంచి జోడోయమ్మ
కొమ్మల్లిద్దరు మంచి జోడోయమ్మ
తంగేడులమ్మ తల్లి గౌరమ్మ
బైలుదేరిందే ఆ బతుకమ్మ
బైలుదేరిందే ఆ బతుకమ్మ

(Male)

రామన్న భీమన్న రామణీలో

రామన్న భీమన్న రామణీలో
ఇద్దరు అన్నదమ్ములే రామణీలో
ఇద్దరు అన్నదమ్ములే రామణీలో
ఆ రామన్న వచ్చెండు రామణీలో
రంగు పూలనే తెచ్చెండు రామణీలో
రంగు పూలనే తెచ్చెండు రామణీలో

తీరు తీరు పూలే తెరే
ఆడ పడుచులు బయలెళ్లినారే
పుట్టినింటి గడప కడిగే అమ్మ
అలికి ముగ్గులేసినారే
కన తల్లి వాకిట్ల రామణీలో

ఆడ పోదామురాయే రామణీలో
చూడ పోదామురాయే రామణీలో
మా అమ్మ వస్తుంది రామణీలో
తంగేడులు తెస్తుంది రామణీలో
తల్లి గౌరి ఇంటి నుంచి రామణీలో

(Male)

ఆ భీమన్న వచ్చెండు రామణీలో
వడి బియ్యమే తెచ్చెండు రామణీలో
వడి బియ్యమే తెచ్చెండు రామణీలో

ఆ చామంతి పూలతోరామణీలో
తల్లి మాలనే గట్టెనే రామణీలో
తల్లి చేతుల్ల బెట్టెనే రామణీలో

రంగు రంగు పూలే తెరే
ఓ రంగమ్మటారాయే
అరుగు మీద కూర్చున్న
ఓ అవ్వ నువ్మ బయలెళ్లే

కొంగు నడుముకు మీరు సొట్టాలే
బతుకమ్మనే నెత్తిన ఎత్తాలే
ఊరి కొట్టనమే మీరు నడవాలే
మన ఊరి గుడి చెరుమ కట్టమ్ము
ఊడల మర్రి కిందమ్ము
ఊగాలే ఉయ్యాల పాటమ్ము

(Female)

ఆ రమణా ఓ రామ రమణీయ గాజులు
అంజనేళ్లాడ్డాలు గిరిధవగీరేలు నాయిద్రనిమ్మలు
గాజులే రకరకాలు ఉండాలే
బతుకమ్మకు గల్లున మోగాలే
గాజులే రకరకాలు ఉండాలే
గల్లు గల్లున గాజులు మోగాలే
చిన్న చేతికేమోనిరియాల గాజులు
పెద్ద చేతికేమోపేర్లైన గాజులు
గంగ దేవికి పూల చీరమ్మో
గౌరి దేవికి హారతి బట్టమ్మో
గంగ దేవికి పట్టు చీరమ్మో
జాలి చెంబుతోజలకమాడించమ్మో

(Male)

యే హో రేపల్లి చెట్టుకింద రామణీలో
అరుగు లేనినారే రామణీలో
గౌరి కూసున్నదే రామణీలో

ఆ గంగమ్మ గలగల పారిందో
బతుకమ్మని రమ్మని పిలిచిందో
వడి బియ్యం వడివల గట్టిందో

వాయి వరసలు కలుపుకోరే
వాయినాలే పుచ్చుకోరే
మంగళారతి పట్టుకోరే
జయ మంగళమని పాడుండ్రే
నినుకు నినుకు వాన కురిసెలే
నిన్నారి గౌరి మురిసెలే
గంగమ్మోగలగల దడిసెలే
అరే బంగారు బతుకమ్మ కదిలెలే
గంగమ్మ పైట కొంగినిరేలే
భద్రంగా గంగోడి చేరేలే

భద్రంగా గంగోడి చేరేలే